
మాట్లాడుతున్న సేనాపతి

దొడ్డి కొమురయ్యపై మరిన్ని చిత్రాలు రావాలి

రాంనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): నాడు భూమి, భుక్తి, వెట్టిచాకిరి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పలువురు వక్తలు పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్యపై మరిన్ని చిత్రాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో దొడ్డి కొమురయ్య సొసైటీ అధ్యక్షుడు ఎం. సేనాపతి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణంలో భాగంగా సినిమా నిర్మాణం కృతజ్ఞత సభ జరిగింది. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకుడు ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, లోక్‌సత్తా నాయకుడు శ్రీనివాస్, ఆరెకటిక సంఘం అధ్యక్షుడు బి. అశోక్‌కుమార్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేస్తామని సేనాపతి తెలిపారు.

వివక్షలు లేని స్నేహం గొప్పది


బాలికలకు దుస్తులు అందజేసిన హిప్నో పద్మాకమలాకర్, లయన్స్ క్లబ్ చైర్మన్ వినయ్

ముషీరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): వివక్షలు లేని స్నేహం చాలా గొప్పదని నవభారత లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ బి. వినయ్ అన్నారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ముషీరాబాద్ లోని రెయిన్‌బో అనాథాశ్రమంలో నవభారత లయన్స్ క్లబ్, డాక్టర్ హిప్నోకమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ సంయుక్తాధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ.. కష్టసుఖాలలో భాగస్వాములయ్యేవారు, కులం, మతం, రంగు, వయసుతో సంబంధం లేకుండా కలిసి ఉండడమే స్నేహమని అన్నారు. డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్ మాట్లాడుతూ.. స్నేహం మానవ సంబంధాల నిజమైన రూపం అన్నారు. ఈ సందర్భంగా బాలికలకు దుస్తులు, పౌష్టికాహారం, పుస్తకాలు, పాదరక్షలు అందజేశారు. కార్యక్రమంలో నవభారత లయన్స్‌క్లబ్ నాయకులు కృష్ణవేణి, జ్యోతి, రాజా, శోభారాణి, స్వరూపరాణి, బాపూప్రియ తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నేతలు

వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తూ
అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

కవాడిగూడ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తూ ఆదివారం కవాడిగూడ డివిజన్ రోటరీ కాలనీ బస్తీలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బస్తీవాసులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బండారి యాదగిరి, బీజేపీ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ఎ. ప్రభాకర్, బీజేపీ నాయకుడు జి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

21న భారత్ బంద్‌ను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణ స్వరూప్

కవాడిగూడ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 21 నిర్వహించే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ బంద్‌కు దళిత బహుజన సంస్థలు, రాజకీయ పార్టీలు, సామాజిక ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయని పేర్కొన్నారు. సమావేశంలో మాల మహానాడు జాతీయ కేంద్ర కమిటీ అధ్యక్షుడు డాక్టర్ వీఎల్ రాజు, రాష్ట్ర అధ్యక్షుడు జేవీన్ రావు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి ఈశ్వర్, జాతీయ ఉపాధ్యక్షుడు భాస్కర్‌రావు, దళిత బహుజన పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు వసంత్‌రావు ఏపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

భూదాన్ భూముల్లో నివసిస్తున్న
పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామనడం హర్షణీయం

బర్కత్‌పుర, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రాచారి అన్నారు. ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూదాన్ భూముల్లో నివసిస్తున్న వారిని రెవెన్యూ అధికారులు, రియల్ ఎస్టేట్ మాఫియా వేధిస్తోందని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాజ్యాంగ హక్కుల రక్షణకై 10న ధర్నా


మాట్లాడుతున్న గిడియన్‌బాబు

చిక్కడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ హక్కుల రక్షణకై ఈనెల 10న ఇందిరాపార్కువద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. పీకే గిడియన్‌బాబు తెలిపారు. ఆదివారం గాంధీనగర్‌లో చర్చిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. వివక్షతపై దళిత క్రైస్తవులు శాంతియుతంగా ఉద్యమాలు చేయాలని, ధర్నాకు దళిత క్రైస్తవులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో విజయరాజు, శ్యామ్‌అబ్రహాం, డేవిడ్ కదారి, నతానియేల్, శామ్యూల్‌జాన్, రజిని తదితరులు పాల్గొన్నారు.

పద్యం తెలుగువారి సొంతం

చిక్కడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పద్యం తెలుగువారి సొంతం అని సాహితీవేత్త ఓలేటి పార్వతీశం అన్నారు. చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో రంగస్థల పద్యాల పోటీలు జరిగాయి. పద్యాలు గానం చేసిన బాలబాలికలను అభినందించి నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పార్వతీశం మాట్లాడుతూ.. పద్యం లేకుండా తెలుగు భాష లేదన్నారు. ఈ తరం యువత పద్యవైభవాన్ని పరిరక్షించాలన్నారు. చిమ్మపూడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిమ్మపూడి శ్రీరామమూర్తి, అక్కిరాజు సుందరరామకృష్ణ, వాసవదత్త రమణ, కొట్టె వెంకటాచార్యులు, దక్షిణామూర్తి, అప్పాజీ శ్రీనివాస్, రఘుశ్రీ పాల్గొన్నారు.


పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందుకున్న బాలబాలికలతో పార్వతీశం, శ్రీరామమూర్తి

ఘనంగా బోనాలు, తొట్టెల ఊరేగింపు

కవాడిగూడ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): లోయర్ ట్యాంక్‌బండ్‌లోని తొట్టెల నారాయణ స్వామి నివాసం నుంచి ఆదివారం కనకాల కట్టమైసమ్మ, బండమైసమ్మ, అడ్వకేట్ కాలనీలోని బాలాత్రిపురసుందరీదేవి, లిబర్టీ వద్ద గల నల్ల పోచమ్మ ఆలయం వరకు ఘనంగా తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. కవాడిగూడ డివిజన్ భవానీ నగర్‌లోగల మారెమ్మ, పోచమ్మ దేవాలయం, ముగ్గుబస్తీలో, ఉన్నికోటలో అమ్మవారి ఆలయాల్లో బోనాల వేడుకలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, మారెమ్మ, పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు కస్తూరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రంగానగర్‌లో..

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు పాల్గొని భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జాము నుంచే భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్, బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు రవికుమార్, బస్తీ నాయకులు ముప్పిడి నర్సింగ్‌రావు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ముక్కుపుడక బహూకరణ

భూలక్ష్మి అమ్మవారికి బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు బంగారు ముక్కుపుడక బహూకరించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ముక్కుపుడకతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్.. శ్రీనివాస్‌ను సన్మానించారు.

సుందరయ్యపార్కులో..

రాంనగర్: బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యపార్కులో గల అమ్మవారి ఆలయంలో సుందరయ్యపార్కు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలు నిర్వహించారు. రాంనగర్ కార్పొరేటర్ కె. రవిచారి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాగ్‌లింగంపల్లి పరిసర ప్రాంతాల మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు.


లోయర్ ట్యాంక్‌బండ్‌లో తొట్టెల ఊరేగింపులో భక్తులు

కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బబ్లూ, రాజేంద్రప్రసాద్‌గౌడ్, బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో..

గోల్నాక: శాంతినగర్‌లో నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి మారు బోనం సమర్పణ, అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు కత్తుల సుదర్శన్‌రావు, ఆలయ కమిటీ ప్రతినిధులు భూపతి లక్ష్మణ్, ఎం. రాజేష్, రెడపాక రాము, రంగుల వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


సుందరయ్యపార్కులో బోనాల వేడుకల్లో కార్పొరేటర్ కె. రవిచారి తదితరులు


రంగానగర్‌లో పూజలు నిర్వహించిన ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, పూస రాజు తదితరులు


గోల్నాక శాంతినగర్‌లో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

మంగళంపల్లి బాలమురళీకృష్ణ సేవలు చిరస్మరణీయం


మంగళంపల్లి బాలమురళీకృష్ణకు నివాళులర్పిస్తున్న జస్టిస్ రాధారాణి, ఎల్. వి. చెన్నారావు, డాక్టర్ రంగయ్య, డి. వి. మోహనకృష్ణ తదితరులు

రాంనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక సంగీతానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. మానసికోల్లాసం, ఆనందంగా ఉండేందుకు సంగీతం దోహదపడుతుందన్నారు. జాతీయ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రాగవర్ధిని కల్చరల్ సొసైటీ సౌజన్యంతో ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 94వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ.. సంగీతం మనసును తేలిక చేయడమే కాదు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కోలుకునేలా చేస్తుందన్నారు. జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్.వి.చెన్నారావు మాట్లాడుతూ.. వాయిద్య కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సహకారం అందించాలని కోరారు. సంగీత వ్యాప్తికి మంగళంపల్లి బాలమురళీకృష్ణ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సందేశాన్ని ఫోన్ ద్వారా సమావేశంలో వినిపించారు. కార్యక్రమంలో అదనపు రవాణా రిటైర్డ్ కమిషనర్ సి.ఎల్.ఎన్.గాంధీ, ఆకాశవాణి ఆలిండియా హైదరాబాద్ స్టేషన్ డైరెక్టర్ విష్ణుభట్ల ఉదయ్ శంకర్, తిరుపతి ఎస్వీ నాదస్వర పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ వి. సత్యనారాయణ, సాహితీవేత్త డాక్టర్ ఎం. ప్రభాకర్‌రావు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ రంగయ్య, వంశీ ఇంటర్నేషనల్ అధినేత డాక్టర్ వంశీ రామరాజు, జాతీయ వాయిద్య కళాకారుల సంఘం తెలంగాణ, ఏపీ అధ్యక్షులు కె. నర్సింహారావు, ఎల్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సుప్రసిద్ధ కర్ణాటక శాస్త్రీయ సంగీత విద్వాంసులు డి. వి. మోహనకృష్ణ ఆధ్వర్యంలో బాలమురళీ గాన రవళి సంగీత కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ గాయకుడు వినోద్‌బాబు మధుర గీతాలను ఆలపించారు. అనంతరం నాదస్వర డోలు ఆంధ్రప్రదేశ్ విద్వాంసులచే కర్ణాటక సంగీత కచేరీ మృదుమధురంగా సాగింది.

ప్రభుత్వ హామీల అమలు, సమస్యల పరిష్కారానికి
ఆందోళన కార్యక్రమాలకు సన్నద్ధంకండి

● బీజేపీ శ్రేణులు గౌతమ్‌రావు పిలుపు


గోల్నాక డివిజన్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న గౌతమ్‌రావు

గోల్నాక, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలకు బీజేపీ శ్రేణులు సన్నద్ధం కావాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. బీజేపీ గోల్నాక డివిజన్ అధ్యక్షుడు మూల రవీందర్‌గౌడ్ అధ్యక్షతన పార్టీ డివిజన్ కార్యవర్గ సమావేశం గోవిందనగర్‌లోని అశోకా ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగింది.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌతమ్‌రావు మాట్లాడుతూ.. ఆందోళ కార్యక్రమాలపై పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. బూత్‌స్థాయి నుంచి పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని సూచించారు. మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో 11 రాజకీయ తీర్మానాలు చేశారు. పార్టీ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శి సి.కృష్ణాగౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేసరి నర్సింగ్‌రావుయాదవ్, నాయకులు ఎం.శ్యామ్‌రాజ్, ఆర్.వి.ఎల్. రమేష్, కర్రీ రవీందర్, మరికంటి కృష్ణంరాజు, వై.దామోదర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


కృష్ణకుమారికి నివాళులర్పిస్తున్న జనార్దనమూర్తి తదితరులు

విజయకుమార్-కృష్ణకుమారి సేవలు మరిచిపోలేం

చిక్కడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సంఘసేవకురాలు అరిగపూడి కృష్ణకుమారి సంస్మరణ సభ ఆదివారం త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో జరిగింది. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి మాట్లాడుతూ.. కళా సంస్థలు, పేదలకు సేవ చేయడంలో అరిగపూడి విజయకుమార్-కృష్ణకుమారి దంపతులు చేసిన సేవ ఎంతో గొప్పదన్నారు. త్యాగరాయగానసభకు వీరిరువురు చేసిన సేవ తాము ఎప్పటికీ మరిచిపోమని అన్నారు. కొన్ని వందల సాంస్కృతిక సంస్థలు నేడు నిర్విరామంగా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ముందుకు సాగుతున్నాయంటే అందుకు ప్రధాన కారణం అరిగపూడి విజయకుమార్ చేసిన సహాయమని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో విజయకుమార్ నుంచి సహాయం పొందని సాంస్కృతిక సంస్థ లేదన్నారు. విజయకుమార్ కుమారుడు సుమిత్, కుటుంబసభ్యులు, రామరాజు, రఘురామ్, మాస్టార్జీ, రవి, దుర్గాప్రసాద్, ఎస్‌బీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి గురుసత్కారం

చిక్కడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కనకదుర్గ నృత్యవిభావరి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో గురుపూర్ణిమ సందర్భంగా గురుసత్కారాలు నిర్వహించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డా. భాగవతుల సేతురామ్, నృత్యగురువులు ఓలేటి రంగమణి, పసుమర్తి శేషుబాబుకు గురుసత్కారం నిర్వహించారు. కళాపోషకులు గుదిబండి వెంకటరెడ్డికి వైకే నాగేశ్వరరావు అవార్డు బహూకరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కళా సంస్థలను ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్వాహకులు నిర్మలా ప్రభాకర్, పండిట్ అంజుబాబు, లక్ష్మీనారాయణ, వనజా ఉదయ్, శ్రీవల్లిశర్మ, మోహన్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

యామిని కృష్ణమూర్తికి నివాళి

చిక్కడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంప్రదాయ నృత్యకళలకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప కళాకారిణి యామిని కృష్ణమూర్తి అని ప్రముఖ కథక్ నాట్యాచార్యులు పండిట్ డా. అంజుబాబు అన్నారు. వివేక్‌నగర్‌లోని కథక్ కళాక్షేత్ర నృత్యశిక్షణ సంస్థలో ఆదివారం జరిగిన యామిని కృష్ణమూర్తి సంతాపసభలో అంజుబాబు శిష్యులతో కలిసి యామిని కృష్ణమూర్తికి నివాళులర్పించారు. నృత్యకళపై ప్రజల్లో అభిరుచిని పెంచడానికి ఆమె చేసిన పరిశోధన స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె అడుగుజాడల్లో నృత్యకళాకారులు పయనించాలని సూచించారు.

అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పది


గాంధీనగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్‌లో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లంపేట రమేష్‌రామ్, సభ్యులు మల్లేశం, గౌరయ్య, నాగభూషణం, రిక్తేశ్వర్, మాధవ్, శివ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రెండేళ్లకు పైగా అన్నదానం అభినందనీయం

రెండేళ్లకు పైగా ప్రతినెలా అమావాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని కార్పొరేటర్ ఎ. పావని వినయ్‌కుమార్ అన్నారు. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గాంధీనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జవహర్‌నగర్‌లో నర్మద నర్సింగ్‌హోమ్ లేన్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సోమిశెట్టి శ్రీనివాస్, మురళీధర్, శోభన్‌బాబు, చంద్రశేఖర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో..

రాంనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): అమావాస్యను పురస్కరించుకొని వాసవీ సేవా సమితి రాంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాంనగర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు వాడకట్టు రాజు, ప్రభాకర్, కొలిపాక రవి, సేవా సమితి ప్రతినిధులు బుక్క రమేష్, చల్లా శివకుమార్, కలువ వీరేందర్, అనంతుల ఆంజనేయులు, కె. యాదగిరి, చందా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


జవహర్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్


రాంనగర్‌లో అన్నదానం చేస్తున్న వాసవీ సేవా సమితిసభ్యులు


వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్న నందకిశోర్ యాదవ్

యాదవ సంఘం వెబ్‌సైట్ ఆవిష్కరణ

బర్కత్‌పుర, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న యాదవులకు ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలు అందించాలని యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ సి. నందకిశోర్ యాదవ్ కోరారు. ఆదివారం యాదవ సంఘం వెబ్‌సైట్, వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడిపరిశ్రమలోకి బహుళజాతి సంస్థలు ప్రవేశించడం వలన యాదవులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమలోకి బహుళజాతి సంస్థల ప్రవేశాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కిషన్, రామారావు, బొల్లెబోయిన గోపాల్, మేకల రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు

బర్కత్‌పుర, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ డిమాండ్ చేసింది. కౌశిక్‌రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే హుజూరాబాద్‌లో పుట్టగతులు లేకుండా చేస్తామని మున్నూరు మహాసభ నాయకులు హెచ్చరించారు. ఆదివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి మాట్లాడుతున్న తీరు చూస్తే దానంపై దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను బ్లాక్‌మెయిల్ చేసి గెలిచిన కౌశిక్‌రెడ్డికి దానంను విమర్శించే అర్హత లేదన్నారు. బీసీలను విమర్శించడమే లక్ష్యంగా కౌశిక్‌రెడ్డి పెట్టుకున్నారని, పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. అసెంబ్లీలో మాట్లాడిన దానికి దానం నాగేందర్ క్షమాపణ చెప్పినప్పటికీ కౌశిక్‌రెడ్డి పదే పదే విమర్శలు చేయడం తగదన్నారు.


మాట్లాడుతున్న హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్ దేశ్‌పాండే

'హిందుస్థానీ అవామ్ మోర్చా' ఆవిర్భావం

రాంనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాది రాష్ట్రాలలో ప్రజల వాణిని వినిపిస్తూ పనిచేస్తున్న హిందుస్థానీ అవామ్ మోర్చా(సెక్యులర్) పార్టీ తెలంగాణలో పనిచేయాలని నిర్ణయించినట్లు ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల ఆశయాల కోసం, ప్రజా సమస్యలపై కలిసి వచ్చే పార్టీలతో పనిచేస్తామన్నారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో హిందుస్థానీ అవామ్ మోర్చా(సెక్యులర్) పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆవిర్భావ సమావేశం జరిగింది. పార్టీ నాయకులు ఎల్. మురళీధర్ దేశ్‌పాండే, ఎన్. నాగార్జున, ఆర్.కె.సాయికుమార్, ఎ. సంతోష్‌రెడ్డి, ఎస్.కె.మౌలానా, ఎం. సంపత్, వైద్యరామ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ సబ్బండ వర్గాల సమస్యలు పరిష్కారం కావడం లేదని వాపోయారు. తమ పార్టీ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.


యోగిరాజ్‌ను సన్మానిస్తున్న స్వామీజీ

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

రాంనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలిమారు మఠాధీశులు(ఉడిపి) విద్యాధీశ తీర్థస్వామి అన్నారు. ఆదివారం రాత్రి సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కన్నడ నాట్యరంగ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. కృష్ణమూర్తి, డి. రామచంద్ర ఆధ్వర్యంలో అయోధ్య బాలరాముడి విగ్రహ రూపశిల్పి అరుణ్ యోగిరాజ్‌కు సత్కార కార్యక్రమం నిర్వహించారు. రత్నాకర్, సుమతి నిరంజన్, బీఆర్ రావు, విఠల్‌జోషి పాల్గొన్నారు.

'స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు'

రాంనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పార్సీగుట్ట ఈస్ట్‌మున్సిపల్ కాలనీలోని జీహెచ్‌ఎంసీ మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రఘుకిరణ్ హామీ ఇచ్చారని బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ తెలిపారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో లైటింగ్ సమస్య, వర్షం వస్తే షటిల్ కోర్టులోకి నీరు రావడం, టాయిలెట్స్ ఇతరత్రా సమస్యలను క్రీడాకారులు ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, స్పోర్ట్స్ అసిస్టెంట్ కమిషనర్ యాదగిరిరావు, డీఎంసీ మహ్మద్ ఖాదర్, స్పోర్ట్స్ ఇండోర్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు.

ఎమ్మెల్యే సూచన మేరకు ముఠా జైసింహ ఆదివారం ఇండోర్ స్టేడియంను సందర్శించి క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని జోనల్ కమిషనర్‌కు ఫోన్ చేసి చెప్పగా.. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పి. శ్రీధర్‌రెడ్డి, పరమేశ్వర్, సోమశ్వర్‌రావు, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.